# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 01 జనవరి 2025 , పేజీలు 06


## ఇసుక అక్రమ రవాణా

# నియంత్రణపై కఠిన చర్యలు



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాలప్రతినిధి,డిసెంబర్31,సూర్యమేజర్ న్యూస్:** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెకోపోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిపులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు.

మిగితా... 2లో

## ఆదివాసి

# సమాజాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్** ఆదివాసి సమాజాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్, రాజ్ గౌడ్ సేవా సమితి భవనంలో భవిష్యత్తు కార్యాచరణ పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి నాయకులు ఆదివాసీలు నెలకొంటున్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో గిరిజన గ్రామాలలో టైగర్ కారిడార్ తో ఏర్పడే ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆదివాసీలో ఎదుర్కొంటున్న ప్రధానమైన పోడు భూముల సమస్యల విషయంలో ఆటవి, రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యాపరంగా ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లేందుకు రాయి సెంటర్ లు కీలకంగా వివరించాలని సూచించారు. క్షేత్రస్థాయి నుండి ఆదివాసులు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో గోండ్వానా జాతీయ నాయకుడు సిడం అర్జున్ మాస్టర్, జిల్లా సర్మేడి మోతిరామ్, రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందుర్తి సుధాకర్, జిల్లా కార్యదర్శి నరసింగరావు, నాయకులు జ్ఞానేశ్వర్, యశ్వంత్ రావ్ ,శంకర్ భీమ్రావు ,సెంటర్ల సర్మేడీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

2లో



# టైగర్ కారిడార్ పేరుతో భయపెడితే ఊరుకునేది లేదు

**బెజ్జూర్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్:** బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులపై అటవీ శాఖ అధికారులు టైగర్ కారిడార్ పేరుతో భయాందోళనకు గురి చేస్తున్నారన్నారని పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్ అన్నారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రిజర్వ్ ఫారెస్ట్ భూముల పేరుతో రైతులు సాగు చేయకుండా ఆడుకుంటున్నారని,రైతుల భూములు ఫారెస్ట్ భూములని అట్టి భూములను ఆధీనంలోకి తీసుకుంటామని పోలీసు బందోబస్తులతో రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు.టైగర్ కారిడార్ పేరుతో పలు గ్రామాలు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్నాయని అట్టి గ్రామాలు అటవీ అధికారులు ఖాళీ చేయిస్తారని వార్తలు రావడంతో తాత ముత్తాతల నుంచి తరతరాలుగా చేసుకుంటున్న భూములని ఊరిని వదిలి రోడ్డు మీద పడే పరిస్థితి వస్తుందని రైతులంతా భయాందోళనకు గురవుతున్నారన్నారు .రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం అంతా అండగా ఉంటుందన్నారు.రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారి సహనాన్ని



పరీక్షించొద్దని వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని లేనిపక్షంలో మరో లఘుచర్ల లాంటి ఘటనలు జరిగే అవకాశం లేకపోలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాజా మోయినోద్దిన్,మండల యూత్ కన్వీనర్ దుర్గం తిరుపతి, నికాడే మోహన్, బాబు, వెంకటేష్,శ్రీకాంత్,బాబురావు,హరికృష్ణ పాల్గొన్నారు.

# ఆర్పీ మారెళ్లి రజితపై చర్యలు తీసుకోవాలి




### - చనిపోయిన సభ్యురాలు పేర లోన్ తీసుకున్నది - శ్రీ సాయి రాం గ్రూప్ సభ్యుల ఆరోపణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్:** స్వశక్తి గ్రూప్ సభ్యుల నుంచి అధిక ఈఎంఐ డబ్బులు వసూలు చేస్తున్న శ్రీ వీర హనుమాన్ ఎస్ ఎల్లేఫ్ గ్రూప్ ఆర్పీ మారెళ్ళి రజిత పై చర్యలు తీసుకోవాలని శ్రీ సాయిరాం మహిళా గ్రూప్ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ సాయిరాం స్వహక్తి గ్రూప్ సభ్యులు పీ.మానస, జీ. రమ్యులు మాట్లాడారు.రూ,,75 వేల లోన్ కు నెల నెలా ఒక్కో సభ్యురాలి నుంచి ఈఎమ్మై రూ2010 వసూలు చేయాల్సి ఉండగా రూ,,2200 లు అంటే అదనంగా రూ,,190లు,రూ,,40 వేల లోన్కు ఈఎమ్మై రూ,,1910 లకు రూ,, 2000 లు అంటే అదనంగా రూ,,190లు వసూలు చేస్తుందని వారు ఆరోపించారు. అంతే కాకుండా లోన్ కాల పరిమితి 24 నెలలు కాగా 26 నెలలు ఈఎమ్మై వసూలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. గ్రూపు డబ్బుల విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ రజిత పై జిల్లా కలెక్టర్కు,రామగుండం పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఆమె పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమన్నారు. ఒక సభ్య రాలికి రెండులోన్లు ఇస్తారని కూడా రజిత తప్పుడు ప్రచారం చేస్తోందని వారు పేర్కొన్నారు.2019లో చనిపోయిన గ్రూప్ సభ్యురాలు బొడ్డు లక్ష్మి పేరున 2022 లో కోళ్ళ లోన్ రూ,60 వేలు తీసుకుందన్నారు. ఈ విషయాలను ప్రశ్నిస్తే తమ గ్రూపుకు రూ,,10 లక్షల లోన్ రాకుండా ఆర్పీ రజిత అడ్డుకుంటుందని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రజిత పై చట్టపరమైన చర్యలుతీసుకొని ఆమె చేసిన అవినీతి అక్రమాల పై విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రూప్ సభ్యులు ఈ.శ్రావణి,ఎం.లీలావతి,షబానా తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 01 జనవరి 2025

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి....

ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని / ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో భేటీ సమాన్ రెస్పెక్ట్ గర్ల్స్ కార్యక్రమం

- ఆడపిల్లలు సమాజానికి మూల స్తంభాలు.
- కుటుంబాల హృదయ స్పందనలు.
- ఉజ్వల భవిష్యత్తు సృష్టికర్తలు.

**బెల్లంపల్లి, డిసెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి మండల కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా బేటీ సమాన్ రెస్పెక్ట్ గర్ల్స్ అనే అంశంపై పాఠశాలలో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా





విచ్చేసిన సొతుకు రత్న జానకి మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించండి అనే అంశంపై మాట్లాడడం నాకు చాలా గర్వకారణంగా ఉందని, నాటి తరానికన్నా నేటితరం అమ్మాయిల పరంగా అభివృద్ధి చాలా జరిగిందని, వారు ఆత్మస్థైర్యంలోనే కాదు ఆర్థిక పరంగా కూడా నిలదుక్కుకుంటూ స్వతంత్రంగా ఉంటున్నారని, ఆడపిల్లలు మన సమాజానికి మూల స్తంభాలు, కుటుంబాల హృదయ స్పందనలు మరియు ఉజ్వల భవిష్యత్తు సృష్టికర్తలు, ఆడపిల్లలను గౌరవించడం నైతిక బాధ్యత మాత్రమే కాదు సమాజ ప్రగతికి అవసరం. విద్య, కెరీర్ మరియు నిర్ణయం తీసుకోవడంలో బాలికలు సమాన అంశాలకు అర్హులు. వారు కేవలం కుమార్తెలు, సోదరీమణులు కాదు, కలలు, ఆకాంక్షలు మరియు సంభావ్యత కలిగిన వ్యక్తులు. ఆడపిల్లలను గౌరవించడం అంటే వారికి ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఇవ్వడం కూడా, అది వారి వృత్తి, దుస్తులు లేదా జీవిత నిర్ణయాలైనా, వారు స్వయంప్రతిపత్తి మరియు గౌరవానికి అర్హులు. విజ్ఞాన శాస్త్రం, కళలు, క్రీడలు లేదా రాజకీయాలు వంటి ప్రతి రంగంలో బాలికలు మరియు మహిళలు సాధించిన విజయాలను మనం జరుపుకుంటాం. ఇలా కల్పనా చావ్లా నుండి మేరీకోమ్ వరకు, వారు అవకాశం ఇస్తే ఊహించలేని ఎత్తులకు చేరుకోగలరని పదేపదే నిరూపించారు. భేటీ సమాన్ కేవలం నినాదం కాదు ఇది చర్యకు పిలుపు, సమాజంలో ఆడపిల్లలను గౌరవించండి, ప్రతి అమ్మాయికి విలువనిచ్చే, గౌరవించబడే మరియు ఆమెకు తగిన గౌరవం ఇచ్చే ప్రపంచాన్ని మనం నిర్మించగలము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, రత్న జానకి, అనిత, పాఠశాల డీన్ రవికుమార్, ఇన్చార్జి సంపత్, ప్రైమరీ ఇన్చార్జి సునీత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి తిరుమల మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**లోకేశ్వరం,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కోర్సింగ్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం విద్యార్థులకు బాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాదకద్రవ్యాలకు,మత్తు పానీయాలకు ఆసక్తి చూపకూడదని,వాటి వల్ల అనారోగ్యానికి గుర్త్తె చివరకు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని తెలియజేశారు. అదే విధంగా కవిత్వ రూపంలో "ఏమైపోయారు ఐషి కొడుకులు-ఎటు పోతున్నారు చేతికొచ్చిన కొడుకులు"అంటూ పిల్లల మీద ఎన్నో ఆశలు పెంచుకున్న తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ పాల్పడుతూ దుఃఖాన్ని మిగిలిస్తున్నారని కాబట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశలకు అనుకూలంగా,ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు రాత్రనకా,పగలనకా వ్యవసాయ పనులు చేస్తూ మన అభ్యున్నతి కోసం కష్టపడుతున్నారని,వారి పేరు గురువుల పేరు నిలబెట్టే విధంగా ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి రోషిని(10వ తరగతి),ద్వితీయ బహుమతి శివప్రమోద్(10వ తరగతి),తృతీయ బహుమతి సానియా బేగం అందుకోగా పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులుగా నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాల పైన,వాటి వల్ల కలిగే నష్టాల గురించి చక్కగా వివరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగన్న,మధుకర్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

## ఖేల్ కూద్ పోటీల ఆహ్వాన కరపత్రాల విడుదల

**భైంసా టౌన్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో మంగళవారం విభాగ్ స్థాయి (ఆదిలాబాద్,నిర్మల్) జనవరి 4,5 తేదీలలో జరిగే ఖేల్ కూద్ పోటీల కొరకు సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పోటీలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభాగ్ సహ కార్యదర్శి సర్ కొండ దామోదర్,సంకుల ప్రముఖ్ పురస్తు గోపాలకృష్ణ,విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కలిమహంతి వేణు మాధవ్,వివిధ శిశు మందిరాల ప్రధానాచార్యులు, ఆచార్యులు ఉన్నారు.



## ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- జనవరి 6నుంచి 8 వ తేదీ వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశం లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'నిర్మల్ ఉత్సవాలు' పేరిట జనవరి 6నుంచి 8 వ తేదీ వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11



గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందని తెలిపారు. సాయంత్రం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అధికారులకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నిర్మల్ ఉత్సవాలు లో భాగంగా నిర్మల్ చరిత్ర తెలిసేలా వివిధ శాఖల నుంచి స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు, వ్యవసాయ, కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్, హస్త కళలు, పుస్తకాలు, దుస్తులు, తినుబండారాల స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంపై హోర్డింగ్ లు, కరపత్రాల ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తులను గుర్తించి వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను తెలిపే విధంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా అందమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ, అగ్నిమాపక, అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసక్తి కలిగిన ప్రజలు ఎవరైనా తమ ఉత్పత్తుల స్టాళ్లను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయాలనుకుంటే ఈ వెబ్ సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. https://docs.google.com/forms/d/1h5XUPVatFSTOHi0_ZjzkFWMRMZIynqxPQ_wXk8rcQog/edit ఇతర వివరాల కోసం 9849913071 ఫోన్ నంబరును సంప్రదించాలాన్నారు. ఈ సమావేశంలో ప్రణాళిక అధికారి జీవరత్నం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ పి.రామారావు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఎంహెచ్ఓ రాజేందర్, డిఎస్ఓ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మెప్మా పిడి సుభాష్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దోచుకున్నది చాలదా ఇంకా కావాలా..?







**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ - ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో లక్ష డబ్బులు వేల గొంతుల ప్రదర్శన ను విజయవంతం చేయాలి**

**తలమడుగు డిసెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్:**
మాదిగ మాదిగ ఉపకులాలకు దక్కల్సిన హక్కులను దక్కకుండా చేస్తూ ఇంతకాలం దోచుకున్నది చాలు ఇకనుంచి చూస్తూ ఊరుకోం వర్గీకరణ అమలు చేయాల్సిందే సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాల్సిందేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో మండల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రి సతీష్ మాదిగ హాజరయ్యారు. వారిని మండల మాదిగలంతా 50 కి పైగా డప్పులతో 200 మందికి పైగా మాదిగలు ఆయనను ఘనంగా స్వాగతం పలికి మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట పువ్వులు వేసి నివాళులు అర్పించారు. డప్పు చప్పులతో మండల కేంద్రమంతా ఓ పండగ వాతావరణం నెలకొంది. నిర్వహించిన సభా ప్రాంగణంలో జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమం నుంచి తలమడుగు మండల కేంద్రం ఎమ్మార్పీఎస్ కు పోరాటంలో భాగస్వాములై మండలమంతా కృషి చేసిందని ఇప్పుడు కూడా మరింత చురుకుగా పనిచేస్తూ ఈ ఉద్యమంలో మన వెనుకబడిన జాతులకు తోడుగా సమస్యల తీరుపై ప్రశ్నిస్తూ రావాల్సిన హక్కులకై పోరాడుతూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిన అవసరం ఉందని ఎవరివి లాక్కోవడానికి ఎవరివి దౌర్జన్యం చేసి గుంజుకోవడానికి ప్రయత్నిస్తలేమని మా మాదిగ మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాలపై మాకు రావాల్సిన హక్కులపై న్యాయంగా వచ్చిన తీర్పును అమలు పరచాలని కోరుతున్నామని అలా కాకుండా కొంత మంది వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేస్తే ఎవరు ఊరుకోరని ఇంతకాలం దోచుకున్నది దాచుకున్నది చాలని ఇకనుంచి సహించేదే లేదంటూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం సైతం అమలు చేసి మాదిగలకు మాదిగ ఉపకులాలకు జరగాల్సిన న్యాయం చేయాలని లేనియెడల ఫిబ్రవరి 3 న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డబ్బులు వేలాది గొంతుల ప్రదర్శన కార్యక్రమం చేపడతామని చేస్తే సంబరాలు చేసుకుంటాం చెయ్యకుండా ఉన్న వర్గీకరణకు అడ్డొచ్చిన అవే డబ్బులు చావు డబ్బులు గా ప్రదర్శిస్తామని హెచ్చరించారు. మీ దగ్గర లాగా వేల కోట్లు ఆస్తులు లేవు మా తాత ముత్తలు ఇచ్చిన డప్పులు ఉన్నాయి వాటితోనే మహా హక్కులు సాధించుకుంటాం.ఏ ఉద్యమంలో అయినా మాదిగలు పోరాడుతూ ఎంతోమంది అమరులైన వారున్నారని ఇలాంటి జాతి అభివృద్ధికై ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ప్రేమేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు మహేందర్, అరవింద్, నాగేష్ మాదిగలు, కోశాధికారి శివకృష్ణ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ అరవింద్ మాదిగ, ప్రచార కార్యదర్శి గంగన్న మాదిగ, మరి కొన్ని శాఖల వారు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, సీనియర్ నాయకులు అడ్వకేట్ సుదీర్ మాదిగ, గంగాధర్, గంగన్న, శివన్న, శివకుమార్, సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా చర్యలు

**- సమస్యలపై స్పందిస్తూ సత్వర న్యాయం జరుగుతుందనీ ప్రజలకు భరోసా కలిగించాలి**
**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్**



**మందమర్రి,డిసెంబర్31,సూర్య మేజర్‌న్యూస్.**
ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడి షీటర్ల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మందమర్రి సీఐ కార్యాలయం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ తో కలిసి ఆయన తనిఖీ చేశారు. మందమర్రి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని, వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఏలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగే లాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గట్టుగానే పోలీసులు విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశి ధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ఆదర్శ ఆమ్మకు

# ఘనంగా వీడ్కోలు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్:**
రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో ఉద్యోగం చేసి పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చిన దుర్గం సారమ్మను, పదవి విరమణ సందర్భంగా, మంగళవారం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, సింగరేణి ఆఫీసర్లు, తోటి కార్మికులు మాట్లాడుతూ, పిల్లలు చిన్నతనంలోనే భర్త చనిపోవడంతో తను కుంగిపోకుండా, పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తపనతో, వారిని ఉన్నత చదువులు చదివించి వారికి మంచి భవిష్యత్ అందించారు అని అన్నారు. సారమ్మకు మూగ్గురు కూతుళ్లు, ఇద్దరు అబ్బయిలు, పెద్దమ్మాయికి చిన్నతనంలోనే వివాహం చేశారు. రెండో అమ్మాయి విజయ మంచిర్యాల కలెక్టరేట్‌లో రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా, విధులు నిర్వహిస్తుంది, మూడో అబ్బాయి కృష్ణ సీసీసీలోని ఆంద్ర బ్యాంక్‌లో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగో అబ్బయి మహేందర్ కాగజ్ నగర్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఐదో అమ్మాయి లక్ష్మీ చదువుపై శ్రద్ధ లేకపోవడంతో గృహిణిగా ఉంది , తండ్రి లేకపోయిన కృంగిపోకుండా పిల్లలకోసం ఎంత కష్టమైన భరించి వారిని ఉన్నంత స్థానంలో నిలిపిన సారమ్మను పలువురు అభినందించారు. 1992లో ఉద్దోగంలో చేరి అప్పటి నుండి నేటి వరకు ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగం చేయాడం గోప్పవిషయమని పలువురు అబినంధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి ఏసిపి కార్యాలయాన్ని తనిఖి చేసిన రామగుండం పోలీస్ కమిషనర్

**- శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు - చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దు - నేరాలు కట్టడి కోసం సమిష్టిగా సమన్వయంతో కృషి చేయాలి- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**



**బెల్లంపల్లి,డిసెంబర్31,సూర్యమేజర్ న్యూస్:**
వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తనీఖీ



చేశారు. తనిఖీలో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ ను ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు.సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై,గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసీపీ రవి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్-డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయముతో మరింత శ్రమించడంతో పాటు, ప్రోయాక్టీవ్ పోలీసింగ్ ఉండాలి. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు మాచార సేకరణ అవరమని, నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణ, కట్టడికి ముందస్తు ప్రణాళిక తో ఉండాలని క్రైమ్ రేట్ ఇంకా తగ్గించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు,ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈ తనీఖీలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజాలోద్దీన్,తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి
## -కొలిపాక శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**బెల్లంపల్లి,డిసెంబర్31,సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణలో 2024లో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉన్నాయి అని ప్రకటించిన డీజీపీ జితేందర్ రెడ్డికి,సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు,అభినందనలు తెలియచేసిన బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఏర్పాటు పై తెరాస హయాంలో హెూమ్ మంత్రి నాయని నరసింహ రెడ్డి,డీజీపీ మహేందర్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చి



ఫైల్ ఫోటో

మరిచారు,రేవంత్ రెడ్డి అయినా ప్రభుత్వం పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని,కుటుంబ సంబంధలు బలోపేతంకీ పాత డీ ఎస్ పి కార్యాలయంలో మహిళ పోలీస్ స్టేషన్ చెయ్యాలి అని అన్నారు.పట్టణంలో ట్రాఫిక్ పోలిస్ స్టేషన్,ఐ ల్యాండ్ చౌరస్తా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు, అధికారులు ను కోరారు.బజార్ ఏరియాలో వైన్ షాపల వల్ల మద్యం ప్రియుల ఆగడలు పెరిగినందున,వైన్ షాప్ తరలించలని కోరారు.పట్టణం లో మెయిన్ రోడ్ పైన ఫుట్ పాత్ స్థలంను కొందరు అద్దెకీ ఇవ్వడం వల్ల,పాదాచారుల నడవడం తీవ్ర ఇబంది అవుతుంది అని అన్నారు.ఫుట్ పాత్ ఆక్రమించుకున్న వారిని తొలగించాలని కోరారు.బెల్లంపల్లిలో గతంలో అడిషనల్ సూపరి డెంట్ అఫ్ పోలీస్‌గా పని చేసిన పి మహేందర్ రెడ్డికి,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవి ఆనంద్‌కి,అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌కి ,జితేందర్‌కి,రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,డీసీపీ భాస్కర్,బెల్లంపల్లి అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ రవి కుమార్,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కి బెల్లంపల్లి పట్టణం సురక్షితంగా,ప్రశాంతగా ఉంచడంలో సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం

**కాసిపేట,డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్**
మందమర్రి డివిజన్‌లోని కాసిపేట మొదటి గనిలో విధులు




నిర్వహిస్తున్న జక్కం ధర్మయ్య, అన్నమనేని సుధాకర్,పెరుగు లింగయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఉద్యోగులను గని మేనేజర్ భూశంకరయ్య, ఏఐటియూసి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ,అండర్ మేనేజర్ సుమన్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్,బన్న లక్ష్మన్ దాస్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఒడ్నాల రాజన్న,సోల్లంకి శ్రీనివాస్,రంజిత్,పిట్,మైన్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**శ్రీరాంపూర్, డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గనిలో సుదీర్ఘకాలంగా పాటు పనిచేసిన సింగరేణి కార్మికులను మంగళవారం మొదటి షిఫ్ట్ లో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో వివిధ కేటగిరీలో 30 నుండి 40 సంవత్సరాల సర్వీసులో విధులు నిర్వహించి సింగరేణి సంస్థకు వారు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షచారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, జిఎం కమిటీ మెంబర్ చంద్రశేఖర్,మైనింగ్ స్టాఫ్ ఏరియా నాయకుడు రాజేందర్, బ్రాంచ్ మీడియా ప్రతినిధి రాజ్ కుమార్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సదానందం, అనిల్, యాదగిరి,చిలక రమేష్, అఖిల్, శంకర్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి దాడితో ఆవు మృతి

**తలమడుగు డిసెంబర్ 31 సూర్య మేజర్ న్యూస్:**
మండలంలో ఎక్కడ చూసినా కొన్ని రోజులకు వినిపిస్తున్న పేరు అదిగో చిరుత పులి ఇదిగో చిరుత పులి అంటూ వింటూ ఉన్నాం కుచలాపూర్ దగ్గర గతంలో ఫోటో కూడా దొరికిన సంఘటన ఉంది. మంగళవారం రోజు మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన ముడుపు కేదారేశ్వర రెడ్డి ఆ అవు మేత కోసం నందిగామ



శివారు ప్రాంతంలోని అడవిలోకి వెళ్ళగా మీతా మేస్తున్న సమయంలో ఒక్కసారిగా చిరుత పులి ఆవు పై దాడి చేయడంతో పశువుల కాపరి బయ ఆందోళన చెంది గ్రామానికి పరుగులు తీసాడు చిరుత పులి ద్దాడి చేసిందని చెప్పారు. చిరుత పులి దాడి చేసిన ఆవు మృతి చెందింది విలువ దాదాపు 40 వేల వరకు ఉంటుందని రైతు కేద్రేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై అటు విషాద అధికారులకు సమాచారం ఇవ్వ సంఘటన స్థలానికి . ఎఫ్ ఆర్ ఓ పుడలిక్. ఎఫ్ఎస్ఓలు సయ్యద్ ఇమ్రాన్ రవీందర్ బీట్ ఆఫీసర్ హారిక విశ్వజీత్ ప్రశాంత్ శివ చరణ్ తదితరులు సంఘర్షలని పరిశీలించి. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇటీవల మండలంలోని అక్కడ ఇక్కడ పులి పేరు వినిపిస్తుండడంతో మండల ప్రజలు జంకుతున్నారు.అడవి శాఖ అధికారులు స్పందించి చిరుతపులులో పెద్దపులుల నుంచి రక్షణ కల్పించాలని మండలవాసులు కోరుతున్నారు. అధికారులు కూడా అటవీ ప్రాంతాన్ని గాలిస్తున్నారు. ఆ చిరుత దొరికే వరకు మండల ప్రజలు అయితే భయంతో పొలాల్లోకి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తారు. త్వరగా అధికారులు పట్టుకుంటే బావుండు.

## కాలం కదిలిపోతోంది



కలంతో ప్రయాణం చేయక
చాన్నాళ్లయింది
పదాల ఊసులు విని
చాలా కాలమైంది
అక్షరాల వెంట
పరుగులుతీయక రోజులు
గడుస్తోంది.
కాలం కదిలిపోతోంది
మళ్లీ కొత్తగా
ఆవిష్కరించడానికి.
కొన్ని తీపి జ్ఞాపకాలు,
మరికొన్ని చేదు అనుభూతులు.
ఈ 2024 ఎన్నో ఇచ్చింది
కొన్ని తనతోనే తీసుకెళ్లింది.
కాలం గుప్పిట్లో అందరం బంధీలమే!
క్యాలెండర్లు మారుతున్నాయ్
మనమే కాలంతో పాటు పరుగెత్తలేకపోతున్నాం.
గడిచిన కాలం విడిచిన జ్ఞాపకమే..
కాలమనే మజిలీలో ఆగక సాగడమే..
సరిహద్దుల్ని చెరిపేసి ఆకాశాన్ని ముద్దాడటమే.!

- రాఘవేంద్ర దారవేణి
9494305458

# జిఎం అధ్యక్షతన నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

**మందమర్రి,సూర్యమేజర్ న్యూస్.**



ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో 2వ నెల నిర్మాణాత్మక సమీక్షా (స్ట్రక్చర్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకమని, బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచే విధంగా కార్మిక సంఘాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కేకే-5 గని బ్యాంక్ షెడ్ రూఫ్ మరమ్మత్తులు చేపట్టాలని, శాంతిఖని గని భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాలని, కాసిపేట గనికి రక్షణకు సంబంధించిన సామగ్రిని అందించాలని, ఏరియాలోని క్వార్టర్స్, డ్రైనేజ్ సిస్టంను సరిచేయాలని, కార్మికుల యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలు 250 రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘం నాయకులు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఏరియా జిఎం గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఎస్ ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఎస్ఈ ఐఈడి ఫణి కుమార్, సివిల్ ఎస్ఈ రాము, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో 82 శాతం బొగ్గు ఉత్పత్తి

మందమర్రి ఏరియాలో డిసెంబర్ మాసానికి నిర్దేశించిన లక్ష్యానికి గాను 82% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. జిఎం కార్యాలయంలోని తన చాంబర్ లో మంగళవారం నిర్వహించిన ఉత్పత్తి ఉత్పదకత సమావేశంలో జిఎం మాట్లాడుతూ ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనుల్లో డిసెంబర్ మాసానికి నిర్దేశించిన 3 లక్షల టన్నులకు గాను 2.47 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని వివరించారు. ఏరియా లోని ఆర్కే ఓసిపి, కేకే 5గనుల్లో డిసెంబర్ మాసానికి 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఆర్కే ఓసిపిలో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందని,ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు 3 నెలల ముందుగానే ఆర్కే ఓసిపిలో వార్షిక లక్ష్యం అధిగమించడం అభినందనీయమని ఉద్యోగులను అభినందించారు. ఏరియా లోని కాసిపేట, కాసిపేట2, శాంతిఖని గనుల్లో బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. అధికారులు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఎస్ఈ ఐఈడి ఫణి కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, డీజీఎం ఎఫ్&ఎ ఆర్వీఎస్ ఆర్కే ప్రసాద్, డివైపిఎం ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్‌లో నూతన సంవత్సరాల వేడుకలు

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్‌లో గల అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్‌లో నూతన సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర ప్రారంభం యొక్క ప్రముఖ్యతను,అలవరచుకోవలసిన మంచి అలవాట్ల గురంచి విద్యారది,విద్యారునిలకు వివరంచారు.గడచిన సంవత్సర చేసిన తపిదాల నుండి పాఠాలు నేర్చుకోవాలని కోరారు. నూతన సంవత్సరం నుండి విద్యార్థులు ఉన్నత శిఖరాలు కు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమంలతో అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయబృందం,విద్యార్థులు,తదితరులు పాలుగోన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**బెజ్జూర్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ప్యాకాట స్థావరంపై దాడి చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.ఇట్టి దాడిలో 6,400/- రూపాయలు,రెండు మొబైల్ ఫోన్లు లభించాయని తెలిపారు.వాటిని స్వాధీనం చేసుకొని 8 మందిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఆయన తెలిపారు.

# జనవరి 01 నుండి జనవరి 31 వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిలా**

**నిర్మల్ డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 జనవరి 2025 నుండి 31 జనవరి 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి..జానకి షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో



ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం.రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.

# వివిధ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు.

**బోథ్, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్



చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలతొ మాట్లాడుతు నూతన సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక పేజీ మారడం కాదు. ఇది కొత్త ఆశలకు, కొత్త ప్రారంభాలకు, కొత్త అనుభవాలకు నాంది








అని అన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు మరింత కొత్త నైపున్యాలను నేర్చుకోవాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలకు ఉత్సాహాన్ని నింపడానికి అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు, పాటలతో అలరించారు. వివిధ రకాల ఆటలతో విద్యార్థులు సరదాగా గడిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ గ్రామల నాయకులు

**బోథ్, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ఆమోదయోగ్యమైన పాలనా నచ్చి, బోథ్ మండలంలోని పలు ఆదివాసి గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరికి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఇక్కడి ఆచార సంప్రదాయాలను, పల్లెలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో



కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉంటున్నారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆడే గజేందర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదారి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతు గుడా, పటేన్లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సీనియర్ నాయకులు శంషుద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహాసభల విజయవంతం కొరకు బెల్లంపల్లిలో విరాళాల సేకరణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి సమక్షంలో మంగళవారం రోజున విరాళాల సేకరణ ప్రారంభించడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, భూమిలేని దళితులందరికీ భూమి కేటాయించాలి. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ, దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి జనవరి 5,6,7 తేదీలలో హైదరాబాదులో జరుగు జాతీయ రెండవ మహాసభలకు దేశవ్యాప్తంగా వేయి మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేస్తూ అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం హైదరాబాదులో జరుగు జాతీయ 2వ మహాసభల విజయవంతం కొరకు విరాళాలు సేకరిస్తున్న డి హెచ్ పి ఎస్ నాయకులకు వ్యాపార వర్గాలు కార్మికులు ప్రజ లందరూ వారికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్, జిల్లా కార్యదర్శి దేవి పోచన్న,ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నం ఐలయ్య, మామిడి గోపి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మొగిలి లక్ష్మణ్,గోమాస మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# 'ఏం పిల్లడో వెళ్దాం వస్తావా' పాట ప్రోమో ఆవిష్కరణ


## - నూతనంగా విజిల్ ఫోక్ యూట్యూబ్ చానల్ ప్రారంభం

**మందమర్రి, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్** సరికొత్తగా విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్ ను, అలాగే 'ఏం పిల్లడో వెళదాం వస్తవా' హుషారైన పాటను ప్రోమో ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని, అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పిల్లి రవి, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణకాంత్ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసిన కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సునార్కర్ రాంబాబును ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాన పాత్ర (హీరో) పోషించి స్టెప్పులతో ఇరగదీసిన ఉదారి చంద్రశేఖర్ గౌడ్,సిరి,రావుల చారిలు జానపద పాటలో నటించడం జరిగిందని, యూట్యూబ్‌లో జానపద పాటలను ప్రజలు చాలా ఆదరిస్తున్నారని, రానున్న రోజుల్లో సందేశాత్మక లఘు చిత్రాలను తీయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏం పిల్లడో వెళ్దాం వస్తావా పాట రచయిత విత్తనాల శ్రీనివాస్,ప్రొడక్షన్ ఇంచార్జి ముదారపు శేఖర్, శ్రావణ్,అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ సాయి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.




# పైడిపల్లి బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

**జన్నారం, డిసెంబరు 31, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం రేంజ్ పైడిపల్లి బీట్ ఆఫీసర్ తన్వీర్ పాష ను మంగళవారం సస్పెన్షన్ చేస్తూ మంచిర్యాల్ జిల్లా అధికారి శివ ఆసిస్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే అభియోగంతో సస్పెన్షన్ చేయడం జరిగిందని రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. మరొకరిపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.




### విశ్వతేజ ట్రైనింగ్ అండ్ కౌన్సిలింగ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో


# గాయని అంజలి గడ్వలేకు సత్కారం

**ముధోల్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ,మహారాష్ట్ర రాష్ట్రాల్లో అతి చిన్న వయస్సులో తన గాన నైపుణ్యంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన ప్రముఖ గాయని అంజలి గడ్వలేను విశ్వతేజ ట్రైనింగ్ అండ్ కౌన్సిలింగ్ సర్వీసెస్ ద్వారా ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి మాట్లాడుతూ"అంజలి గడ్వలే పాటల ద్వారా లక్షల మంది మనసులు గెలుచుకున్నారు. ఇలాంటి ప్రతిభను గుర్తించి మరిన్ని అవకాశాలను అందించాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధం మహిపాల్ (సైకాలజిస్ట్), వాడెకర్ లక్ష్మణ్ (ఆనందితా ఫౌండేషన్ చైర్మన్),విట్టల్ కంబ్లె, బింబిసర్ గడ్వలే,అంజలి కుటుంబ సభ్యులు ఉన్నారు.



### టీం భైంసా డివిజన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందజేత



**భైంసా టౌన్,డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్** భైంసా పట్టణంలోని బుద్ధ విహార్‌లో దాదాపు 200 మంది విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు,ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావడానికి జనరల్ నాలెడ్జ్ పుస్తకములు,డిక్షనరీలు,స్టడీ మెటీరియల్ టీం భైంసా డివిజన్ తరఫున అమరావతి బౌద్ధం భంతే నాగవంష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే,కన్వీనర్ ధర్మాజీ చందనే, ఉపాధ్యక్షులు ధర్మరాజు దగ్గరే,అనురత్ గర్కె,సూర్య దాస్ మహదే,గౌరవాధ్యక్షులు రాజారాం దాసరి,బుద్ధ విహార్ కమిటీ భైంసా యువకులు ఉన్నారు.

# అనుమతి లేకుండా అడవిలోకి వెళ్లిన ఇద్దరిపై కేసు, రెండు కార్లు సీజ్

**జన్నారం,డిసెంబరు 31,సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం రేంజ్ చింతగూడా సెక్షన్ పరిధిలోగల పైడిపల్లి బీటులో ఎలాంటి అనుమతులు లేకుండా డిసెంబర్ 29న సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో కార్లలో వెళ్లిన ఇద్దరిపై కేసు నమోదు చేయడంతో పాటు రెండు కార్లను సీజ్ చేయడం జరిగిందని జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. పైడిపల్లి బీట్ లో గల కంపార్ట్మెంట్ నం.317 లో గల బైసన్ కుంటలోకి వెళ్లిన కార్ల నెంబర TS 08 FR 8529 అలాగే మరో కారు TS 08FR7444లను సీజ్ చేయడంతోపాటు నుట్టి సంతోష్, పేరం మహేందర్ ల పై రిజర్వ్ ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని వారిని త్వరలో లక్షెట్టిపేట కోర్టులో హాజరుపరుస్తామని సుష్మారావు తెలిపారు.





# పత్తి నాణ్యతను బట్టి ధరను నిర్ణయించాలి

## - రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న

**బోథ్, డిసెంబర్ 31,సూర్య మేజర్ న్యూస్** బోథ్ మండల కేంద్రంలో పత్తి నాణ్యత లేదని మద్దతు ధరలో సీసీఐ అధికారులు పత్తి రైతులను మోసం చేస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు కొనుగోలు ప్రారంభంలో తేమ ఎక్కువుగా ఉందని మద్దతు ధరలో కోత పెట్టిన సంగతి అందరికి తెలుసు అని అన్నారు. కానీ ప్రస్తుతం పత్తి నాణ్యత లేదంటూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే ఒక క్వింటాల్ కి ఆదిలాబాద్ లో 50 రూపాయలు, బోథ్ లో 100 రూపాయలను తగ్గిస్తూ సీసీఐ అధికారులు, మార్కెట్ అధికారులకి లెటర్ కూడా ఇచ్చినారు. నూతన సంవత్సరం జనవరి రెండో తారీకు నుండి పత్తి నాణ్యత 8 శతముంటే ఒక క్వింటాల్ కి ధర 7471 రూపాయలకు కొనుగోలు చేస్తామని అనడం తో రైతులకు ఏ పంటలోనైనా ఎప్పుడు చూసిన నష్టపరిచే విధానమే అవలంబిస్తున్న సందర్భం కనిపిస్తోందని అసంతృప్తి ని వ్యక్తపరిచారు.

# మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడికి సన్మానం

**మందమర్రి, డిసెంబర్ 31, సూర్య మేజర్ న్యూస్.** మాల మహానాడు ఆఫ్ ఇండియా మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మోయ్య రాంబాబును మాల మహానాడు నాయకులు శాలువాతో సత్కరించారు. మంగళవారం జయ శంకర్ చౌరస్తాలోని ఆటో స్టాండ్‌లో రాంబాబును శాలువాతో సన్మానించి, మాలలు సంఘటితమై హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. రాంబాబు ఇలాగే ఇక ముందు ఉన్నత పదవులు అలకించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మార్త కుమారస్వామి, కనకం రవీందర్, గంధం పున్నం, గొట్టె అశోక్, మామిడి క్రాంతి, సొతుకు ఉదయ్, గాదె రవివర్మ, సత్యంబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

